
కేపీహెచ్‌బీలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీషబాబురావుతో కలిసి గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


మియాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాకు వందనం చేస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు


కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో జాతీయజెండాకు వందనం చేస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్, తదితరులు


ఓల్డుబోయినపల్లిలో జాతీయజెండాకు వందనం చేస్తున్న పట్నం సునీతమహేందర్‌రెడ్డి, బండి రమేష్, యాదగిరి, తదితరులు


మూసాపేట్‌లో పాల్గొన్న టీడీపీ నేత ఉప్పు రామకృష్ణ, రమేష్‌గౌడ్, రామారావు, అనిల్, రామ్‌గౌడ్, తదితరులు


నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయజెండాకు వందనం చేస్తున్న మేయర్ కొలన్ నీలారెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్


నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ నాయకురాలు శక్తి సుహాసిని ఆధ్వర్యంలో రూపొందించిన 300 మీటర్ల జెండావిష్కరణలో పాల్గొన్న బీజేపీ నాయకుడు మల్లారెడ్డి, తదితరులు


ఫతేనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ సతీష్‌గౌడ్, తదితరులు


జగద్గిరిగుట్టలో జెండావిష్కరిస్తున్న బీజేపీ నాయకుడు జోకే శేఖర్‌యాదవ్


సుభాష్‌నగర్‌లో పాల్గొన్న కార్పొరేటర్ హేమలతారెడ్డి, తదితరులు


బహదూర్‌పల్లి టైమ్ మార్కు అపార్టుమెంట్ వద్ద చిన్నారులకు బహుమతులు అందజేసిన బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్


చందానగర్ ఈనాడు బ్యాంక్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ గోపీచంద్, సిబ్బంది

ఘనంగా త్రివర్ణ సంబురం

- అంతటా 78వ స్వాతంత్ర్య వేడుకలు


ఆల్విన్‌కాలనీలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, తదితరులు

కూకట్‌పల్లి/కుత్బుల్లాపూర్/శేరిలింగంపల్లి జోన్‌బృందాలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగపల్లి నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయజెండాను ఎగురవేశారు. జాతీయగీతం ఆలపించారు. దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు ప్రాంతాల్లో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలంతోనే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ దేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వేదికపై నిలపాలని ఆకాంక్షించారు.


జేఎన్‌టీయూలో జాతీయజెండాకు వందనం చేస్తున్న రెక్టార్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.నర్సింహారెడ్డి, మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ సింధు, వివిధ విభాగాల డైరెక్టర్లు కె.కామాక్షిప్రసాద్, అరుణ కుమారి, రవీంద్రారెడ్డి, సురేష్‌కుమార్, విజయకుమారి, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు


కొండాపూర్‌లోని పోలీస్‌బెటాలియన్‌లో జాతీయజెండాకు వందనం చేస్తున్న కమాండెంట్ సన్ని, సిబ్బంది


వివేకానందనగర్‌లో పాల్గొన్న టీడీపీ నాయకులు


కూకట్‌పల్లి ప్రకాష్‌నగర్‌లో చేగూరి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తదితరులు


కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముమ్మారెడ్డి ప్రేమకుమార్ తదితరులు


మూసాపేట్‌లో జరిగిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, తదితరులు


పండిత నెహ్రూనగర్‌లో జాతీయజెండాకు వందనం చేస్తున్న టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, తదితరులు


షాపూర్‌నగర్ రామ్‌రాజ్ ఆస్పత్రిలో డాక్టర్ ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బాలానగర్ ఏసీపీ హన్మంతరావు, తదితరులు


కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయజెండాను ఎగురవేస్తున్న చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి


తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సంఘం అధ్యక్షురాలు డాక్టర్ నిర్మల

400 మీటర్ల జాతీయజెండాతో భారీ ర్యాలీ

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలో 400 మీటర్ల జాతీయజెండా రెపరెపలాడింది. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగా యాత్రను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. హస్మత్‌పేట చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి మొదలైన యాత్ర వార్డు కార్యాలయం వద్ద ముగిసింది. యాత్రలో బీఆర్ఎస్ నాయకులు ఇర్ఫాన్, సీనియర్ నాయకుడు కర్రె జంగయ్య, ఇజాజ్, మక్కల నర్సింగ్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.


జాతీయజెండాతో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహ యాదవ్, తదితరులు


జాతీయగీతం ఆలపిస్తున్న ఉమ్మడి రంగారెడ్డి మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్, తదితరులు


ఎంఐజీకాలనీలో పాల్గొన్న కార్పొరేటర్ సింధూరెడ్డి, తదితరులు


హైదర్‌నగర్‌లో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, తదితరులు


మసీద్‌బండలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్


నల్లగండ్ల గ్రామంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, తదితరులు


నిజాంపేట్ కార్పొరేషన్ 13వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల పావనీజగన్‌యాదవ్, తదితరులు


పర్వత్‌నగర్‌లో జెండాకు వందనం చేస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం, బాబా తదితరులు


బాలానగర్‌లో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, తదితరులు


ఓల్డుబోయినపల్లిలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్, తదితరులు


బౌరంపేటలో పాల్గొన్న కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు


కుత్బుల్లాపూర్‌లో పాల్గొన్న కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి, తదితరులు


జాతీయపతాకాన్ని ఎగురవేస్తున్న భెల్ ఈడీ రాజా


హఫీజ్‌పేటలో పాల్గొన్న కార్పొరేటర్ పూజిత, తదితరులు


భువన విజయం ప్రదర్శనలో కవులు

భువన విజయం ప్రదర్శన

హైదర్‌నగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని భారత వికాస పరిషత్ సభామందిరంలో గురువారం రాత్రి భువన విజయం ప్రదర్శన నిర్వహించారు. ఎస్‌బీఐ భరద్వాజ బాలానగర్ ఆశ్రమమ్ వారి ఆహ్వానం మేరకు అవధాన విద్యావికాస పరిషత్ వారు శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో అష్టదిగ్గజ కవుల కావ్య గోష్ఠి కళ్లకు కట్టినట్లు కవులు ప్రదర్శించి ఔరా అనిపించారు. శ్రీకృష్ణదేవరాయలుగా మారుమూల దత్తాత్రేయశర్మ, మహామంత్రి తిమ్మరుసుగా సాధన నరసింహారావు, అల్లసాని పెద్దనగా వాడ్రేవు వెంకటసత్యప్రసాద్, నంది తిమ్మనగా డా.ఆచార్య ఫణీంద్ర, ధూర్జటిగా ముత్యంపేట గౌరీశంకరశర్మ, మాదయగారి మల్లన్నగా డా.కీత ఉదయ్‌శర్మ, అయ్యలరాజు రామభద్రుడుగా కౌండిన్య తిలక్, పింగళి సూరనగా అవుసుల భానుప్రకాష్, రామరాజు భూషణుడుగా డా.సంగనభట్ల నరసయ్య, తెనాలి రామకృష్ణుడుగా మావుదూరు సూర్యనారాయణమూర్తి, మొల్లమాంబగా లలితాపరమేశ్వరి, ప్రగడరాజు నరసరాజుగా కేవీఎస్ ఆచార్య పాత్రల్లో నటించి మెప్పించారు. ఈ సందర్భంగా వాడ్రేవు వెంకటసత్యప్రసాద్‌కు కవి మూర్ధన్య బిరుదు ప్రదానం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులను భరద్వాజ, నారుమంచి అనంతకృష్ణ, ఎస్‌వీడీఎస్ రాజు సత్కరించి, అభినందనలు తెలిపారు.

తినుబండారాలు తయారు చేసే కంపెనీ సీజ్

గాజులరామారం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సూరారం లక్ష్మీనగర్‌కాలనీలోని జీపీ ఫ్రూట్స్ కంపెనీలో కొంతకాలంగా నిర్వాహకుడు దశరథ్ కాలం చెల్లిన మసాలాలతో వివిధ రకాల తినుబండారాలు, మసాలాలు తయారు చేసి విక్రయిస్తున్నాడు. గురువారం సమాచారం అందుకున్న మేడ్చల్ ఎస్‌ఓటీ, సూరారం పోలీసులు సంయుక్తంగా దాడిచేసి రూ. 2లక్షల విలువ చేసే సరుకును పట్టుకుని కంపెనీని సీజ్ చేశారు. నిర్వాహకుడు దశరథ్‌పై కేసు నమోదు చేశారు.

- ఉత్తమ అవార్డు


బాలానగర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డా.మమతకు ప్రశంసాపత్రం అందజేసిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌతమ్


మణికొండ శ్లోక ది స్కూల్‌లో డైరెక్టర్ వెంకటరెడ్డి జాతీయజెండా ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం భవానీ, విద్యార్థులు పాల్గొన్నారు.
- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

సీనియర్ సిటిజన్స్ చట్టాలపై అవగాహన ఉండాలి

- సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు రిటైర్డ్ జడ్జి విష్ణుప్రసాద్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్ చట్టాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు రిటైర్డ్ జడ్జి విష్ణుప్రసాద్‌రెడ్డి అన్నారు. అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (మహేంద్ర అశ్విత) ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలను హఫీజ్‌పేట రోడ్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌కు సంబంధించిన చట్టాలు, 2007 సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టం, 2011 రూల్స్ గురించి వివరించారు. కార్యక్రమంలో అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.పాపారావు, సెక్రటరీ కె.ఎ.నాయుడు, రవీందర్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రిటైర్డ్ జడ్జి విష్ణుప్రసాద్‌రెడ్డి

చందానగర్ టీడీపీ కార్యాలయంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జి కట్ట వెంకటేష్‌గౌడ్, తదితరులు

ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, తదితరులు

ఎల్లమ్మతల్లి, దుర్గామాత ఆలయానికి శంకుస్థాపన

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట చౌరస్తా వద్ద ఎల్లమ్మతల్లి, దుర్గామాత ఆలయ శంకుస్థాపనకు మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ హాజరయ్యారు. టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పూజల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొండకింది పుష్పారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్‌యాదవ్, సీనియన్ నాయకులు సంజీవరావు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షులు రమాదేవి, బోయినపల్లి డివిజన్ అధ్యక్షులు విజయలక్ష్మి, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు బోజమ్మ, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు భరతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో షెడ్డు ప్రారంభం

హైదర్‌నగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లోని నల్లపోచమ్మ దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో నిర్మించిన షెడ్డును కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేశ్‌ముదిరాజ్, నాయినేని చంద్రకాంత్‌రావు, ప్రసాద్, జిల్లా గణేశ్, అనిల్‌రెడ్డి, కాశీనాథ్‌యాదవ్, కృష్ణారావు, కట్ట శ్రీనివాస్, సమ్మారెడ్డి, పొశెట్టిగౌడ్, చంద్రమోహన్, సాగర్ పాల్గొన్నారు.